విశాఖ మేయర్ గా

పీలా శ్రీనివాసరావు

విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్

విశాలాంధ్ర బ్యూరో–విశాఖపట్నం: మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక సోమవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మేయర్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జీవీఎంసీ మేయర్ ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బి-ఫారమ్ టికెట్ 96 వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ సమర్పించారని, పీలా శ్రీనివాసరావు ను మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 73 మంది హాజరు కాగా మేయర్ ఎన్నికకు సరిపోయిన కోరం ఉన్నందున మరో అభ్యర్థి పోటీలో లేనందున మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతర%శీ% మేయరుగా పీలా శ్రీనివాసరావు చే ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ శాసనసభ్యులు , జివిఎంసి ప్రత్యేక ఆహ్వానితులు పీలా గోవింద సత్యనారాయణ, వి.ఎమ్.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన మేయర్ కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి చల్లని రేడియం జాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర–విశాఖ క్రైమ్: విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మండుటెండల్లో పనిచేసే ట్రాఫిక్ సిబ్బందికి చల్లదనం అందించే విధముగా ఉండే "రేడియం కూల్ జాకెట్లు" ను నగరంలో కొందరు దాతలు సహాయం తో సుమారు రూ.5,00,000/- లు విలువ గల 200 కూల్ జాకెట్లను గురుగ్రామ్ నుండి రప్పించిన పోలీస్ కమిషనర్ శంకా బ్రతా బాగ్చి వాటిని ట్రాఫిక్ సిబ్బందికి పంపిణీ చేసారు. ఈ కూల్ జాకెట్లు ప్రత్యకత ఏమంటే వీటిని సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిలో ముంచి చూస్తే వాటి యొక్క ఉష్ణోగ్రత 8 డిగ్రీలకు పడిపోతుంది తర్వాతా సిబ్బందికి హాయిగా ఉండి ట్రాఫిక్ విధులు సమర్థవంతంగా నిర్వర్తించడానికి వీలౌతుంది. అలాగే వీటిని శీతాకాలంలో సాధారణంగా వాడుకోవచ్చు. రేడియం స్టిక్కరింగ్ ఉండడంతో వీటిని రాత్రిపూట కూడా ధరించి విధులు నిర్వహించవచ్చు.

అప్స మహిళా రాష్ట్ర సమన్వయకర్తగా తోనంగి

విశాలాంధ్ర పెదగంట్యాడ : అప్స రాష్ట్ర సమన్వయకర్తగా ఎన్నికైన తోనంగి వెంకటరమణ విజయ వాడ లో ప్రతిష్టాత్మకంగా జరిగిన అప్స రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో అప్స మహిళా రాష్ట్ర సమన్వయకర్తగా తోనంగి వెంకటరమణి ఎన్నికయ్యారు. తోనంగి వెంకటరమని గాజువాక ఆర్టీసీ డిపో వద్ద గల ప్రతిభ స్కూల్ నిర్వహి స్తున్నారు. రాష్ట్ర అప్సా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, విశాఖ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జీఐపీఎస్ఎ అధ్యక్షులు, విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి భీమిరెడ్డి శ్రీనివాస రావు, ఏపీపీఎస్ఎ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ చే నియామకపత్రం అందజేశారు.

నూతన మేయర్ పీలా శ్రీనివాసు ను అభినందించిన వామపక్ష కార్పొరేటర్లు

విశాలాంధ్ర బ్యూరో–విశాఖ పట్నం : గ్రేటర్ విశాఖపట్నం నూతన మేయర్ గా కూటమి అభ్యర్థిగా ఎన్నికైన పీలా శ్రీనివాసను సిపిఐ ఫ్లోర్ లీడర్ ఏ జే స్టాలిన్, సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.గంగారావు సోమవారం కౌన్సిల్ సమావేశంలో అభినందనలు తెలియజేశారు. గ్రేటర్ విశాఖలో ప్రజా సమస్యలపై నూతన కూటమి పాలకవర్గం మేయర్ పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు.

మేయర్ పీలా శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర–పెందుర్తి: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పెందుర్తి ప్రాంతానికి చెందిన 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఎంపిక కావడంతో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు సంబరాలు చేసుకున్నారు. అలాగే శ్రీనివాసరావును అభినందనలతో ముంచేత్తు తున్నారు. మేయర్ గా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన వెంటనే పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహా తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు పీలా శ్రీనివాసరావు నాయకత్వంలో విశాఖ నగరం అన్ని విధాల అభివృద్ధి చెందుతుం దని పంచకర్ల ఆకాంక్షించారు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సహకారంతో విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు అలాగే జనసేన నాయకులు గల్లా శ్రీనివాసరావు, గంతకోరు శివకుమార్, ఇల్లపు శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కరకదేముడు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, దాట్ల మధు, వేగి పరమేశ్వరరావు, వేగి దివాకర్ సహా టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పీలా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పీల శ్రీనివాసరావు మేయర్ గా ఎంపికైనందున పెందుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కూటమి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాఖ ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ గా కోన తాతారావు

విశాలాంధ్ర బ్యూరో–విశాఖపట్నం : రాష్ట్రవ్యాప్తంగా జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ ల పదవులు ఎంపికలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా జనసేన నేత కోన తాతారావు నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ పదవులు పంపకాల్లో భాగంగా కూటమి ప్రభుత్వంలో కొన్ని జిల్లాలకు జనసేన మరికొన్ని జిల్లాలకు టిడిపి బిజెపి పార్టీ నేతలకు పంపకాలు జరుగుతూనే ఉన్నాయి అందులో భాగంగానే విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ గా కోనా తాతరావుకు అవకాశం లభించింది. గాజువాక నియోజకవర్గం లో కోనా తాతారావు జనసేన పార్టీ నేతగా ఉంటూ రాష్ట్ర జనసేన పార్టీలో క్రియాశీలక బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నారు.

భారత లౌకికతత్వానికి హాని కలిగిస్తే సహించం

డిపిహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకరరావు

విశాలాంధ్ర–విశాఖ కలెక్టరేట్: ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగత్ మరో సారి విషం కక్కారని, హిందువుల ఆచారాలనే దేశవ్యాప్తంగా ప్రజలు పాటించేనే నినాదం లేవనెత్తారని డిపిహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకరరావు తెలిపారు. ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశాన వాటిక అనే సూత్రానికి కట్టుబడి దేశ ప్రజలంతా ఉండాలనడం సరికాదన్నారు. హిందువుల ఆచారాలనే దేశవ్యాప్తంగా ప్రజలు పాటించి మను సంస్కృతిని ప్రవేశపెట్టాలనే కుతంత్రానికి వ్యతిరేఖంగా, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, దళిత హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో "మత స్వేచ... భారత రాజ్యాంగం "అనే అంశంపై సోమవారం పౌర గ్రంథాలయ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి .చిరంజీవి,డిహెచపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు నేతృత్వంలో జరిగింది. జెవి ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ముసుగులో హిందూ వాదాన్ని ఈ లౌకిక రాజ్యాంగంలో బలవంతంగా రుద్దాలనే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన భారత రాజ్యాంగాన్ని ప్రక్కన బెట్టి మనుస్మృతినీ ప్రవేశ పెట్టాలనే ప్రయత్నాలు మొదలు పెట్టారని, ఇప్పటికే ఆర్ ఎస్ ఎస్ లు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఒకే దేశం ఒకే పౌరస్మృతి వంటి వాదనలు ప్రజలముందుకు తెస్తున్నాయని, ఈ బాటలోనే అలిగడ్ పర్యటనలో మోహన్ భగత్ ఈ విధంగా వారి ఎజెండా ను ముందుకు తీసుకురావడం భారత దేశ లౌకివాదానికి, ముస్లిం, క్రిస్టియన్ మొదలగు మైనారిటీ ప్రజలకు తీరని నష్టం కలిగిస్తుందని, ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి లోకనాథం మాట్లాడుతూ భారత రాజ్యాంగం భిన్నత్వంలో ఏకత్వంగా భిన్న జాతులు సంస్కృతులు,కలిగిన 145 కోట్ల భారత ప్రజలను భారత రాజ్యాంగం ఐక్యంగా వుంచిందన్నారు. 1950 కి ముందే నూతన రాజ్యాంగం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ మనుస్మృతినీ అనుసరి%శీ%చాలని చెప్పడం ద్వారా ఈ ప్రక్రియకు తెరలేసిందన్నార. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి దేశంలోని అన్ని రాజ్యాంగ మౌలిక వ్యవస్థలపైనా దాడి జరుపుతూనే ఉందన్నారు. భారత దేశంలో సామాజిక న్యాయం అమలు చేయడం ఇష్టంలేని బిజెపి ప్రభుత్వం ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు పరం చేస్తుందన్నారు. భారత దేశ లౌకిక విధానంప్రకారం ప్రజలు మతస్వేచ్ఛ కలిగివుండాలి. ప్రభుత్వం ఏ మతాన్ని ప్రోత్సహించరాదు. కానీ కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరించి లౌకిక వాదానికి హాని కలిగించే విధంగా పనిచేస్తున్నదని భారత దేశ ప్రజలందరూఐక్యంగా ఎదిరించే విధంగా మనం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కెవిపి ఎన్ జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న, రాష్ట్ర నాయకులు భాగంలక్ష్మి,డిహెచ్పిఎస్ నాయకులు, క్రిస్టియన్ ఫాదర్ . మైనారిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రీ సర్వే రూపేన వారసత్వ భూముల సమస్య కొలిక్కి తీసుకురావాలి

మండల రెవెన్యూ అధికారి కి తాటితూరు నాయకులు వినతి

విశాలాంధ్ర –తగరపువలస: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే చేపడుతున్న నేపథ్యంలో తాటితూరు పంచాయతీ లో దీర్ఘకాలిక సమస్య అయినటువంటి రైతుల వారసత్వ భూములు అన్ లైన్ అవ్వనటువంటి దీర్ఘకాలిక సమస్య ను పరిష్కారం చేయాలని మండల రెవెన్యూ అధికారి కి తాటితూరు నాయకులు వినతిపత్రం అందించారు. ఈ విషయం పై గురు నాయుడు స్పందిస్తూ తాటితూరు పంచాయతీ లో ఎంతో కాలంగా వారసత్వ భూములు ను ప్రభుత్వం అన్ లైన్ చేయాలని పలుమార్లు బాధితులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ కారణాలు చూపించి తిరస్కరించడం జరిగేదని, వారసత్వ భూములు అన్ లైన్ కాకపోవడం వలన పంచాయతీ లో అనేక మంది వారికున్న అప్పులు తీర్చుకోవాలి అనుకున్నా , వివాహాలు చేయటకు అప్పు కోసం స్థలం అమ్మాలి అనుకున్నా,ఇళ్ళు కట్టుకోవాలి అనుకున్నా చేసుకోలేని పరిస్థితి నెలకొంటుంది.పైన విషయాలు ఎవరికి చెప్పుకోలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్య లు చేసుకొనే పరిస్థితి నెలకొన్నాయి.పైన తెలిపిన విషయాలు దృష్టి లో ఉంచుకొని ఈసారైనా రీ – సర్వే లో గ్రామంలో ఉన్న ప్రతీ ఒక్క రైతు వారసత్వం భూములను ఆన్ లైన్ చేయాలని తహశీల్దార్ వారి ని కోరడం జరిగింది అని,సదరు తాశీల్దారు వారు నా వంతు ప్రయత్నం చేస్తానని హమీ ఇచ్చారు గానీ గ్రామ తాలుకా వారసత్వ భూములు అన్ లైన్ చెసే పక్రియ లో చాలా రకాలుగా పొరపాట్లు ఉన్నందున రెవెన్యూ శాఖ వారు సమస్య పరిష్కారం చేస్తారనే నమ్మకం తో లేరని ఏది ఏమైనా రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్య కు పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అయితే వారసత్వ భూములు అన్ లైన్ చేయడం కుదరదు అని,అలా చేయునప్పుడు ఈ రీ–సర్వే వలన మాకు ఎలాంటి ఉపయోగం లేదని అది ప్రస్తుత ప్రభుత్వం కి చెడ్డ పేరు తెస్తుందని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కొమర రాము,మద్దిల గురు నాయుడు,కోనాడ పేర్రాజు,మేడ చిన్నారావు,తాటిపూడి సూర్యా రావు,గారి వెంకట్రావు, మద్దిల పాపారావు,బోని కనకారావు,సింగిడి రమణ లు పాల్గొన్నారు.

నగర ప్రజలకు అందుబాటులో ఉంటా...

ప్రజారోగ్యానికి ప్రాధాన్యతే ధ్యేయం...

– నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.

విశాలాంధ్ర బ్యూరో–విశాఖ పట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కూటమి అభ్యర్థి గా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయరు గా ఎంపిక చేసి తనకు కీలక బాధ్యతలను అప్పుచెప్పారని నగర మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నగర మేయరుగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశం మందిరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మా తండ్రిగారైన పీల మహాలక్ష్మి నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పనిచేసేవారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించిన ఈ మేయర్ బాధ్యతలను చిత్త శుద్ధితో నెరవేరుస్తానని, ముఖ్యంగా పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తానని, తక్కువ కాలంలో వచ్చిన ఈ పదవిని దాని విలువలను మరింత పెంచుతానని, ప్రతి ఇంటికి తాగునీరు సకాలం లో అందించేందుకు కృషి చేస్తానన్నారు. జీవీఎంసీ లో అవినీతి రహిత పాలన అందిస్తానని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో కూటమి కార్పొరేటర్లు పీతల మూర్తి యాదవ్, గంధం శ్రీను, లేళ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తర్లువాడ ఎస్సీల భూములు తిరిగి రైతులకు కేటాయించాలి



విశాలాంధ్ర–విశాఖ కలెక్టరేట్ : తర్లువాడ గ్రామం ఎస్సీ కాలనీ కి చెందిన భూములను తిరిగి రైతుల కు కేటాయించాలని, ఏపీఐఐసి కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.సోమవారం రైతులు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.సర్వే నెంబర్ లు 1,71,72,74,75,35 లలో 300 ఎకరాలు దళిత రైతులకు డీ పట్టా లు ఇచ్చారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి కోలా హరిబాబు తెలిపారు.తర్లువాడ ఎస్సీ రీసర్వే చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని,ఆన్ లైన్ లో పేర్లు ఎక్కించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.పంటలు పండించి, జీవనాధారం అయిన భూములు వెనక్కి తీసుకుంటే తాము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు.

వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర –ఆనందపురం: అనంద పురం శాఖా గ్రంధాలయము నందు సోమవారం ఉదయం వేసవి విజ్ఞానశిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ను గ్రామపెద్దలు చందక సూరిబాబు, కొట్యాడ రెడ్డిబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వసహాయ సహకారములతో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ను ఆనందపురం పరిసర విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో 12 మంది బాలబాలికలు పాల్గొన్నారు . గ్రంధాలయాధికారి బి.వి.ఎస్ అప్పారావు అముద్రిత కథలు ను వివరించారు, బాలలు చే పుస్తక పఠనము ,కథలు చెప్పించారు. అనంతరం విద్యార్థులతో ఇండోర్ ఆటలు ఆడించారు.

పదో తరగతి విద్యార్థులకు ఓఎస్సీ ఫౌండేషన్ ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర–ఆనందపురం: మండలంలో బోయ పాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఓఎస్సీజి ఫౌండేషన్ శివదలాయి, పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ చల్లా.రామిరెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో 72 మంది విద్యార్థుల పరీక్ష రాయిగా 56 మంది పాసయ్యారని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు, షీల్డ్స్, అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ఫౌండేషన్ సభ్యులు, స్కూల్ సిబ్బంది, రామిరెడ్డి ,శ్రీకాంత్ ,శివ, ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర ఆనందపురం : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ -3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలో 33/11 కెవి శొంటియము సబ్స్టేషన్, 11 కెవి జిఎస్ అగ్రహారం ఫీడర్ మెయింటినెన్స్ కొరకు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మామిడిలోవ, ఎన్ జి ఆర్ పురం, జిఎస్ అగ్రహారం, సత్తరువు జంక్షన్, గండిగుండం,రామవరం, గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ మండల .అప్పలనాయుడు తెలిపారు.

వీఎంఆర్డీఏలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు విచారణ కమిటీ

విశాలాంధ్ర–విశాఖ: వీఎంఆర్డీఏలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపుల విచారణ కమిటీని మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ పునరుద్ధరించారు. చైర్మన్ గా ప్రధాన అర్బన్ ప్లానర్ శిల్ప, కన్వీనర్ గా పరిపాలనాధికారి కార్తీక, సభ్యులుగా విజయలక్ష్మి, దేవి, శిరీషలను నియమించారు. ఈ కమిటీ సంస్థలో పనిచేసే మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపుల సమస్యలు ఉంటే విచారించి, నివేదికను సంస్థ కార్యదర్శి ద్వారా మెట్రోపాలిటన్ కమీషనర్ కి సమర్పిస్తారు. ఈ నివేదిక ఆధారంగా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొంటామని, అదే విధంగా ఈ కమిటీ మహిళా ఉద్యోగుల సంక్షేమం గురించి కూడా తగిన చర్యలు తీసుకుంటుంది.

కెజిహెచ్ లో విజయవంతమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స

యువ రోగికి నూతన జీవితం...

విశాలాంధ్ర బ్యూరో–విశాఖపట్నం: విశాఖపట్నంలోని 16 సంవత్సరాల యశ్వంత్ అనే అబ్బాయి కు కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్ లో విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగిందని తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము. యశ్వంత్ గత రెండేళ్లుగా దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. యశ్వంత్ తల్లి పేరు శ్రీమతి సంతోషి, తండ్రి లేరు, యశ్వంత్ వీరి ఏకైక కుమారుడు. వీరి నివాసము ఏవియన్ కళాశాల డౌన్ లో ఉంటున్నారు. ఈ అబ్బాయికి జీవన్ అవయవదాన కార్యక్రమం ద్వారా, ఈ మార్పిడి శస్త్రచికిత్స ఏప్రిల్ 7, 2025న కింగ్ జార్జ్ హాస్పిటల్లో నిర్వహించబడింది. విజయవంతంగా కోలుకున్న తరువాత, యశ్వంత్ ఈరోజు, ఏప్రిల్ 28, 2025న పూర్తి ఆరోగ్యంతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవుతున్నాడు. ఈ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సకు గాను బయటి ఆసుపత్రుల నందు దాదాపు రూపాయలు పదిహేను లక్షలు వరకు ఖర్చు అవుతుంది, కింగ్ జార్జ్ ఆసుపత్రి నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితముగా ఈ శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగింది. ఈ శస్త్ర చికిత్స నందు నెఫ్రాలజీ హెచ్ డి డాక్టర్ జి. ప్రసాద్, యూరాలజీ హెచ్ ఓడి డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాంబాబు, అనస్తీషియా డాక్టర్లు డా. శ్రీ లక్ష్మీ, డా. ప్రీతి, డా. రమేష్, నర్సింగ్ సిబ్బంది సూర్యప్రభ, చంద్రకళ మరియు ఇతర సహాయక సిబ్బంది పాల్గొని విజయవంతముగా నిర్వహించడం జరిగినది, వారి నైపుణ్యం మరియు సంరక్షణకు ఆసుపత్రి పరిపాలన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతోంది. ఈ సందర్భంగా కె జి హెచ్ సూపరింటెండెంట్ డా. పి. శివానంద గారు నెఫ్రాలజీ యూరాలజీ , అనస్తీషియా వైద్యులను ఇతర సిబ్బందిని అభినందించారు. శస్త్రచికిత్స మరియు పోస్ట్–ఆపరేటివ్ మందుల యొక్క పూర్తి ఖర్చు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా అందించబడింది, ఇది రోగికి మరియు అతని కుటుంబానికి గణనీయమైన ఉపశమనం కలిగించింది. పేసెంట్ డిశ్చార్జ్ అయిన తర్వాత రెండు సంవత్సరముల కాలానికి 2 లక్షల రూపాయల మందులు ను ఉచితంగా అందిస్తారు. కింగ్ జార్జ్ హాస్పిటల్ అధునాతన వైద్య సంరక్షణను అందించడానికి మరియు జీవన్ ధాన్ కార్యక్రమం ద్వారా ప్రాణాలను రక్షించే అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను సులభతరం చేయడానికి నిబద్ధతతో ఉంది, తద్వారా అవసరమైన రోగులకు ఆసర , ఆరోగ్యకరమైన సేవలు అందిస్తోందన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర– మల్కా పురం: గ్రంథాలయాల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకో వాలని ములగాడ మండల విద్యాధి కారి డి.వి. త్రినాధరావు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో లివేసవి విజ్ఞాన శిబిరాన్నిలి సోమవారం ఆయన ప్రారంభిస్తూ – వేసవి సెలవుల్లో విద్యార్థులు అనేక నైపుణ్యాలను అలవర్చుకోవడం పైన, పుస్తకాలను చదవడం పైన దృష్టి పెట్టాలని, అందుకుగాను వేసవి శిక్షణ శిబిరాలకు హాజరుకావాలని అన్నారు. శిబిరంలో ప్రముఖులు చెప్పే విషయాలను అర్థం చేసుకుని, వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ– వేసవి శిక్షణా శిబిరం విద్యార్థుల్లో మంచి మార్పును, వికాసాన్ని తీసుకువస్తుందని అన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ఒకరికొకరు స్నేహభావంతో కొత్త విషయాలను నేర్చుకుని, మరింత ఉత్సాహంగా సెలవుల అనంతరం పాఠశాలలకు వెళ్లాలని ఆమె అన్నారు. ప్రారంభ సమావేశానికి గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ– మరింత పెద్ద సంఖ్యలో బాలలు ఈ వేసవి శిబిరానికి హాజరు కావాలని కోరారు. ఎంతో శ్రమతో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు పి. ఈశ్వరరావు, స్థానిక పాఠకులు సన్యాసిరావు, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.ఈ శిబిరం 40 రోజులపాటు కొనసాగనుంది.

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ గెలవగలరా.?

టీడీపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పై సవాల్ విసిరిన తెలుగుశక్తి అధ్యక్షుడు రామ్

విశాలాంధ్ర–విశాఖ సిటీ : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరవు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తిరిగి పోటీ చేసి గెలవగలరా అని తెలుగు శక్తి అధ్యక్షులు బి వి రామ్ సవాల్ చేశారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తను వైసిపి కోవర్టునని.. పల్లా శ్రీనివాసరావు అనుచరుడు చేసిన ఆరోపణ పట్ల తీవ్రంగా స్పందిస్తున్నారు. పల్లా శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ గాజువాక ప్రాంత వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ కాకుండా జనసేనలోకి వెళ్లడం సిగ్గుచేటన్నారు. వైసిపి అరాచక పాలన అత్యంత దుర్మార్గంగా కొనసాగుతోందని ఆరోపించారు. అప్పటి కోడిగుడ్ల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కనుసన్నల్లో.. పల్లా శ్రీనివాస రావు తమ నిర్మాణాన్ని కోల్పోయినప్పటికీ.. గుడివాడ అక్రమాలను పల్లా శ్రీనివాస రావు ప్రోత్సహిస్తున్నారన్నారని విమర్శించారు. గుడివాడ అమర్నాథ్ పారిశ్రామిక ప్రాంతంలో నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాన్ని కూల్చకుండా పల్లా శ్రీనివాస రావు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈ చర్యలను బట్టి తాను వైసిపి కోవర్టునో లేక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు వైసిపి కోవర్టు గా వ్యవహరిస్తున్నారో ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇలాంటి స్వార్థపూరితమైన, అసమర్థ వ్యక్తిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగడానికి ఎంత మాత్రం అర్హత లేదన్నారు. కనీసం మీడియా ముందు గట్టిగా వాయిస్ వినిపించడం చేతగాని పల్లా శ్రీనివాసరావు ను తక్షణమే పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాస రావు లాంటి కోవర్టులను ఏరివేసేందుకు తెలుగు శక్తి రంగం సిద్ధం చేసిందన్నారు. సమావేశంలో చిన్ని వరలక్ష్మి అనే మహిళ మాట్లాడుతూ.. మధురవాడ లో తాము 40 ఏళ్ళ నుంచి వ్యాపారం చేస్తున్నామన్నారు. అయితే రమణాజీ అనే వ్యక్తి కంటైనర్ తీసేయమని బెదిరిస్తున్నారని అన్నారు. అతనికి కార్పొరేటర్ పిల్లా మంగమ్మ భర్త వెంకటరావు వత్తాసు పలుకుతూ సెటిల్మెంట్ చేసుకోవాలని ఒత్తిడి తీసుకున్నారని పేర్కొన్నారు.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజీ: 2
మంగళవారం 29, ఏప్రిల్, 2025

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో 252 విజ్ఞప్తులు

– చందనోత్సవంలో సాధారణ భక్తులకు ఇబ్బందులు రాకూడదు

– కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కారానికి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రెవెన్యూ అధికారి భవానీ శంకర్, భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మహాదూర్, జివిఎమ్‌సి సిటీ ప్లానింగ్ అధికారి ధనుంజయ రెడ్డి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీదారుని దరఖాస్తు ముగింపు చేసే ముందు జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అధికారులతో పిజిఆర్ఎస్ నిర్వహణపై సమీక్ష సమావేశం...

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ పిజిఆర్ఎస్ నిర్వహణ, చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎన్రోల్మెంట్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ హౌస్ హెూల్డ్ సర్వే పెండింగ్ వివరాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

చందనోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

ఈనెల 30న నిర్వహించబోయే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ భక్తుల దర్శనాలకు తొలి ప్రాధాన్యతనిస్తామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా చందనోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చందనోత్సవం రోజు తెల్లవారు ఝూము 3.00 గంటలకు ఆలయ వ్యవస్థాప ధర్మకర్త తొలి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. 3.30 నుంచి 4.00 గంటల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అనంతరం తితిదే వారు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు ఏర్పాట్లు చేయాలని, చిన్న పిల్లలకు పాలు సమకూర్చాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సింహాచలం కొండపైన, కొండ దిగున శానిటేషన్ మరియు మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయా లని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది నియమించ దంతో పాటు వారందరికీ విధులు నిర్వహించేందుకు వీలుగా డ్యూటీ పాసులు పంపిణీ చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి కొండపైన ఎనిమిది, కొండ దిగిన ఏడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, 29 మరియు 30 తేదీలలో నాలుగు షిఫ్టుల లో మొత్తం 513 మందిని చందనోత్సవ విధులకు వినియోగించడం జరుగుతుందని, 32 అంబులెన్సులను అందుబాటులో ఉంచుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు 10 స్ట్రక్చర్ లను సమకూర్చామని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ మందులను, స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచినట్లుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరిం చారు. చందనోత్సవానికి సంబంధించి కొండపైన, దిగువన విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా, విద్యుత్ లోడ్ ఎక్కువైతే ట్రిప్ కాకుండా అన్ని సబ్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, పార్కింగ్ ఏరియాలలో లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దర్శనానికి వెళ్లే భక్తులకు సంబంధించి క్యూలైన్ల ఏర్పాటు, లడ్డు ప్రసాదం, అన్న ప్రసాదం వెళ్లే భక్తులకు క్యూ లైన్ లకు సంబంధించిన బారికేడ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. దర్శన టిక్కెట్లకు సంబంధించి ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా టికెట్లు అమ్మకాలు, టికెట్లపై సీరియల్ నెంబర్, స్కానింగ్, క్యూలైన్లు తెలిపే బోర్డులు తదితర ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 252 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 122 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 11, జీవీఎంసీ సంబంధించి 57 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 62 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

యస్‌యస్‌సి ఫలితాలలో బాపూజీ విద్యార్థులు విజయకేతనం

విశాలాంధ్ర-పెదగంట్యాడ: పదవ తరగతి ఫలితాలలో 64వ వార్డు బాపూజీ విద్యాలయం లో విద్యార్థులు విజయ కేతానం ఎగురావేశారు. ఎస్ జ్యోష్న 582 మార్కులు సాధించి స్కూల్ స్థాపర్ గా నిలువగా, పి ధిల్లేశ్వరి కు 573,కె శిరీష 571 ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాలలో మొత్తం 41 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 500 మార్కులకు పైగా 20మంది సాధించారు. అందరూ ఉత్తీర్ణులై శతశాతంతో రికార్డు సృష్టించారు. మంచి ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను, సిబ్బందిని పాఠశాల డైరెక్టర్ ఏం వెంకట్ నాయుడు ప్రిన్సిపాల్ ఏం సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏం శోభ అభినందించారు. మిఠాయిలు పంచిపెట్టారు. పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాత్విక్ గ్రీన్ ఎనర్జీ నుంచి సౌర తయారీ పరిష్కారాలు

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మాడ్యూల్ తయారీ సంస్థలలో ఒకటైన సాత్విక్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ నందంబక్కామ్లోని చెన్నై ట్రేడ్ సెంటర్‌లో ఏప్రిల్ 23-25 ??నుండి పునరుద్ధరణ 2025 లో పాల్గొంది. ఈ సంస్థ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మాడ్యూల్ తయారీ సంస్థలలో ఒకటి మరియు భారతదేశం యొక్క సౌర శక్తి మార్కెట్లో ముఖ్య ఆటగాళ్ళలో ఒకటిగా స్థిరపడింది. పాలీక్రిస్టలైన్ సెల్ టెక్నాలజీ, మోనోక్రిస్టలైన్ సెల్ టెక్నాలజీ, బైఫేషియల్ టెక్నాలజీ, ఎం 12 టెక్నాలజీ మరియు అడ్వాన్స్‌డ్ టన్నెల్ ఆక్సైడ్ పాసివేటెడ్ కాంటాక్ట్ ("టాప్‌కాన్") టెక్నాలజీ ఆధారంగా ఈ సంస్థ మాడ్యూళ్ళను అందిస్తుంది, ఇది శక్తి నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు మొత్తం సామర్థ్యాన్ని పెంచుతుంది. పునరుద్ధరణలో, సాత్విక్ తన ఎన్ టాప్కాన్ మరియు ఎన్-టాప్‌కాన్ జి 12 ఆర్ సోలార్ మాడ్యూళ్ళను ప్రదర్శించింది, ఇది మోనోఫేషియల్ మరియు బైఫేషియల్ ఎంపికలలో లభిస్తుంది, ఇది నివాస, వాణిజ్య మరియు యుటిలిటీ-స్కేల్ ప్రాజెక్టులకు సరిపోతుంది. గ్రౌండ్-మౌంటెడ్ మరియు పైకప్పు సౌర సంస్థాపనల కోసం ఇంజనీరింగ్, సేకరణ, నిర్మాణం మరియు కార్యకలాపాలు & నిర్వహణ సేవలను కలిగి ఉన్న టర్న్‌కీ ఈపీసీ సామర్థ్యాలను కూడా కంపెనీ హైలైట్ చేసింది.

క్రిస్ గోపాలకృష్ణన్ వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ ను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు

విశాలాంధ్ర-విశాఖపట్నం: కర్ణాటక హైకోర్టు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు క్రిస్ గోపాలకృష్ణన్ మరియు ఇతరులపై షెడ్యూల్ చేసిన కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు (అట్రాకీస్ ప్రివెన్షన్) చట్టం, 1989 కింద రిజిస్టర్ చేయబడిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసిందికోర్టు ఫిర్యాదును "చట్ట ప్రక్రియ యొక్క దుర్వినియోగం" అని పేర్కొంది మరియు ఫిర్యాదుదారునికి వ్యతిరేకంగా నేరపూరిత ధిక్కార చర్యలను ప్రారంభించడానికి స్వేచ్ఛను మంజూరు చేసింది. ఏప్రిల్ 16 న ఈ ఉత్తర్వును ఆమోదించిన జస్టిస్ హేమంత్చందర్‌గౌదర్, ఫిర్యాదు "పిటిషనర్లను వేధించే బాధాకరమైన ప్రయత్నం" అని గమనించారు. లైంగిక వేధింపుల ఆరోపణలపై అంతర్గత విచారణ తరువాత 2014 లో తొలగించబడిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ యొక్క మాజీ అధ్యాపక సభ్యుడు డి. సన్నదుగప్ప దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ ఆధారపడింది. 2015 లో హైకోర్టు ముందు ఒక సవాలును అనుసరించి ఈ రద్దును తరువాత రాజీనామాగా మార్చారని కోర్టు గుర్తించింది. అప్పుడు పరిష్కారంలో భాగంగా, సంస్థ మరియు దాని ప్రతినిధులకు వ్యతిరేకంగా అన్ని ఫిర్యాదులు మరియు చట్టపరమైన చర్యలను ఉపసంహరించుకోవడానికి దుర్గాప్ప అంగీకరించింది. అయినప్పటికీ, అతను మరో రెండు ఎఫ్ఐఆర్లను దాఖలు చేశాడు, ఈ రెండూ 2022 మరియు 2023 లో రద్దు చేయబడ్డాయి. ప్రస్తుత ఎఫ్ఐఆర్, కోర్టు గమనించిన కోర్టు ఇలాంటి ఆరోపణలు కలిగి ఉంది మరియు న్యాయ ప్రక్రియ యొక్క దుర్వినియోగం. ఈ తీర్పుపై స్పందిస్తూ, క్రిస్ గోపాలకృష్ణన్ ఇలా అన్నాడు, "మా కోర్టులు మరియు న్యాయ వ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది అన్నారు.

పెందుర్తి శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. గ్రంథాలయ అధికారిని బి. సూర్యకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 26 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ పథకం శెట్టి భూలోకరావు సరస్వతి విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేయగా, కార్యదర్శి ఆదారి రామకృష్ణ సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు జానకిరామ్ ప్రార్థన గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పథకం శెట్టి భూలోకరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు, గ్రంథాలయ అధికారిని బి.సూర్యకళ వేసవి శిక్షణ శిబిర కార్యక్రమం గురించి వివరించగా, విద్యార్థులు కథలు చదవడం రాయడం నేర్చుకున్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు దాసరి సత్యం మాస్టర్ దేశభక్తి గీతాన్ని నేర్పించారు. అభివృద్ధి కమిటీ సభ్యురాలు బి. లక్ష్మీ తేజ మంచి నడవడిక కలిగి ఉండాలని విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులకు బిస్కెట్లు మజ్జిగ పంపిణీ చేశారు.

విశాఖలో "అంబికా బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం" ఏర్పాటు

సీనియర్ పాత్రికేయుడు వడ్డాది ఉదయ కుమార్

విశాలాంధ్ర-పెందుర్తి : విశాఖ నగరంలో "అంబికా బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం"పేరిట రాష్ట్రస్థాయిలో సంఘం ఏర్పాటు చేయనున్నట్లు సీనియర్ పాత్రికేయులు వడ్డాది ఉదయ కుమార్ తెలియజేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి, అదేవిధంగా వారి సమస్యల పరిష్కారానికి ఈ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, రుణ సదుపాయాలు తదితర అంశాలు ఎప్పటికప్పుడు బ్రాహ్మణులకు తెలియజేయడమే తమ సంఘం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తమ సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. విశాఖ నగరంలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే సంఘం రాష్ట్ర కార్యవర్గం ప్రకటన, సంఘం లోగో ఆవిష్కరణ ఉంటుందని వివరించారు. సంఘం కార్యక్రమాలు గురించి, సభ్యత్వ నమోదు తదితర వివరాలు కోసం 8008129309 లో సంప్రదించాలని వడ్డాది ఉదయకుమార్ తెలియజేశారు.

పెందుర్తిలో పోలిసెట్ 25 పరీక్షకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి పాలిటెక్నిక్ కాలేజీ పరిధిలో ఈనెల 30న జరగనున్న పోలి సెట్ 25 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం . చంద్రశేఖర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కే .సత్తిబాబు తెలిపారు. సోమవారం కాలేజీలో సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెందుర్తి పాలిటెక్నిక్ కాలేజీ పరిధిలో ఐదు కేంద్రాల్లో పోలిసెట్ 25 పరీక్షలు నిర్వహిస్తుండగా, 2632 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల కోసం ఆరుగురు అబ్జర్వేటర్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లను నియమించినట్లు తెలియజేశారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పోలిసెట్ 25 పరీక్ష జరుగుతుందని విద్యార్థులు ఉదయం 9:30 గంటలకల్లా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 11 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యం అయినా లోపలకు అనుమ తించరని వెల్లడించారు. ఈనెల 30న సింహాచలం చందనోత్సవం వేడుకలు జరుగుతున్నందున రద్దీ దృష్ట్యా విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

జీవీఎంసీ ఉన్నతాధికారులతో నూతన మేయర్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : : నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మేయర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందించే మౌలిక వసతులపై , నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించవలసిన ప్రజారోగ్యం, వీధిలైట్లు, తాగునీరు మొదలైన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ ప్రజారోగ్యం దిశగా నిత్యం అధికారులు వార్డులలో పర్యటించి పారిశుధ్య మెరుగుకు కృషిచేసి విశాఖ మరింత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ తాగునీటి విభాగపు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీలో అనవసరపు అదనపు ఖర్చులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచి పాలన ప్రజలకు అందించేందుకు సూచనలు, సలహాలు అందించి సహకరించాలన్నారు. అధికారులు గీతలు, హద్దులు దాటి విధులు నిర్వహించరాదని సూచించారు. జీవీఎంసీ డాష్ బోర్డు, సిటీ ఆపరేషన్స్ సెంటర్ సమాచారం నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు వార్డులలో పర్యటిస్తానని మేయర్ తెలిపారు. ఇంతవరకు టెండర్లు తీసుకొని పనులు చేపట్టలేని వారిపై దృష్టి సారించి పనులు సకాలంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాగునీటి విభాగానికి 8 కోట్లు మంజూరు అయ్యాయని వాటితో నీటి ట్యాంకులు, పైపులైన్ల మరమ్మత్తులు, కొత్త బోర్లు ఏర్పాటు, పాత బోర్ల మరమ్మత్తులు చేపడతామని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు కె.శివప్రసాదరాజు మేయర్ కు వివరించారు. వీధిలైట్లు నిర్వహణ లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జీవీఎంసీ నిధులు వినియోగంలో ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలన్నారు. ఇకపై నిత్యం వార్డుల్లో పర్యటిస్తానని మేయర్ అధికారులకు తెలిపారు. చలివేంద్రాలు పటిష్టంగా ,పరిశుభ్రతతో నిర్వహించాలని ప్రధాన ఇంజనీర్ కు మేయరు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, పిడి-యు.సి.డి పి.ఎమ్.సత్యవేణి, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు, సిటీ ప్లానర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నింతుడికి ఏడాది జైలు శిక్ష

విశాలాంధ్ర-తగరపువలస : మజ్జివలస గ్రామంనకు చెందిన ఎల్లబిల్లి అప్పారావుఅను వ్యక్తి తాను ఒక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ లో సూపర్వైజర్ గా పనిచేస్తున్న సమయం లో తేది.06.11.2021 రాత్రి గుర్తుతెలియని వ్యక్తి స్కూల్ క్యాంపస్ లోనికి చొరబడి, ప్రిన్సిపాల్ కి చెందిన హ్యాండ్ బాగ్ లోని 7000/- నగదు, 2 జతల షూస్ మరియు లాండ్రి రూమ్ లోని బట్టలు దొంగిలించినట్లు ఫిర్యాదు చేయగా, సదరు ఫిర్యాదు పై ఆర్విఎస్ఎన్ మూర్తి, ఏఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినారు. దర్యాప్తులో భాగముగా డెంకాడ మండలం గొండయ్యపాలెం గ్రామానికి చెందిన పాత ముద్దాయి అయిన ఎర్నింటి.కృష్ణబాబు అను వానిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి చోరి సొత్తును రికవరీ చేసి రిమాండ్ కు పంపినారు. పై కేసు విచారణలో బాగంగా గౌరవ కోర్ట్ మేజిస్ట్రేట్ గారైన శ్రీమతి డి.సౌజన్య సాక్ష్యదారాలను పరిశిలించి సదరు ముద్దాయి ఎర్నింటి.కృష్ణబాబు పై నేరము రుజువు కావడంతో ఒక ఏడాది జైలు శిక్ష విదించారు. కేసులో దర్యాప్తు అధికారి అయిన ఆర్విఎస్ఎన్ మూర్తి, ఏఎస్సై ని, కోర్ట్ డబల్యు హెచ్ సి వి.వరలక్ష్మి ని మరియు కేసు పురోగతిని పర్యవేక్షించిన భీమిలి క్రైమ్ ఎస్సై శ్రీ %ూ%.సూర్య ప్రకాశ రావు గని ఉన్నతాదికారులును అభినందించారు.

'సొనాటా గోల్డ్'ను ఆవిష్కరించిన సొనాటా

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలో ఎక్కువమంది అభిమానించే వాచ్ బ్రాండ్ అయిన సొనాటా, అద్భుతమైన సొనాటా గోల్డ్ కలెక్షన్ ను పరిచయం చేసింది. ఇది మనం బంగారాన్ని ఆస్వాదించే మరియు తిరిగి ఊహించుకునే ఆకర్షణీయమైన మరియు ఆలోచనాత్మకంగా రూపొందించిన కలెక్షన్. రూపం మరియు పనితీరు యొక్క సమ్మేళనంతో , ఇది కేవలం ఒక సంప్రదాయంగా మాత్రమే కాదు, వ్యక్తిగత శైలి ప్రకటనగా , సొనాటా గోల్డ్ బంగారంపై మీ ప్రేమను ధరించడానికి ఒక ఆకర్షణీయమైన కొత్త మార్గాన్ని అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. సంపద మరియు సానుకూల ప్రారంభాలతో ముడిపడి ఉన్న సమయం, అక్షయ తృతీయ, సమీపిస్తున్న కొద్దీ, సొనాటా గోల్డ్ బంగారు బహుమతిపై తాజాగా ఆధునిక దృక్పథాన్ని అందిస్తుంది. ఈ కలెక్షన్ లోని ప్రతి టైమ్‌పీస్ దాని డయల్‌లో అమర్చబడిన నిజమైన తనిష్క్ గోల్డ్ కాయిన్‌ను కలిగి ఉందన్నారు. ఇది పనితనం, వారసత్వం మరియు డిజైన్ గురించి ఎన్నో అంశాలను వెల్లడిస్తోందన్నారు. సొగసైన కేస్ డిజైన్ నుండి పొందుపరిచిన బంగారు నాణెంతో కూడిన లక్శర్డ్ హై-పాలిష్ బ్లాక్ డయల్ యొక్క కాంట్రాస్ట్ మరియు నిశ్శబ్ద అధునాతనతను జోడించే నిజమైన లెదర్ పట్టీ వరకు చక్కటి వివరాలను ఇష్టపడే వారికి ఈ కలెక్షన్ సరైనదని సొనాటా బ్రాండ్ హెడ్ ప్రతీక్ గుప్తా తెలిపారు.

ఒప్పో ఇండియా ఏ 5 ప్రో 5 జీ

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఒప్పో ఇండియా తన ఒప్పో ఏ 5 ప్రో 5 జీ తో దాని మన్నిక వాగ్దానాన్ని అందిస్తూ, స్మార్ట్‌ఫోన్ స్థితిస్థాపకతలో కొత్త కొల మానాన్ని నెలకొల్పింది. ఇది ఎఫ్ సిరీస్ నుంచి ఏ సిరీస్ వరకు స్థితిస్థాపకత వారసత్వాన్ని విస్తరించడం ద్వారా స్మార్ట్‌ఫోన్ మన్నికను పునర్నిర్వచించడాన్ని కొనసాగిస్తోంది. మొత్తం ఒప్పో ఫ్లాగ్‌షిప్, మిడ్-రేంజర్ మరియు ఏ 5 ప్రో ఇప్పుడు పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఐ పీ 69 సర్టిఫికేషన్‌ను కలిగి ఉండగా, ఇది మన్నికైన ఛాంపియన్ కుటుంబాన్ని సృష్టించాలనే బ్రాండ్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఈ వారసత్వంపై ఆధారపడి, ఒప్పో ఏ 5 ప్రో 5 జీ ద్వారా ప్రజలకు మన్నికను అందిస్తుండగా- ఇది విస్తృత శ్రేణి వినియోగదారులకు తీవ్రమైన దృఢత్వాన్ని అందుబాటులోకి తెస్తుంది.